క్లుప్తంగా

పీఏసీఎస్‌ల పదవీకాలం పొడిగింపుపై హర్షం

మానకొండూర్: సహకార సంఘాల పదవీకాలాన్ని ప్రభుత్వం 6 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడంపై మానకొండూర్ విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తమ పాలకవర్గాల పదవీకాలం పొడిగింపుకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చిగురుమామిడి: రాష్ట్రవ్యాప్తంగా సింగిల్‌విండోల పదవీకాలాన్ని ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించడంపై చిగురుమామిడి సింగిల్‌విండో పాలకవర్గం శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది.

క్షీరాభిషేకం..

సైదాపూర్: సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగించగా.. సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు వెన్కెపల్లి సహకార సంఘం పాలకవర్గం, సిబ్బంది శనివారం సంఘం ఆవరణలో క్షీరాభిషేకం చేశారు.

అర్చకుడిపై దాడి సరికాదు

హుజూరాబాద్: చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేయడం సరికాదని ఉమ్మడి జిల్లా మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ ముజాహిద్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడి చేసిన వీర రాఘవరెడ్డితోపాటు అతడి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యాభివృద్ధికి కృషి

సైదాపూర్: కాంగ్రెస్ ప్రజాపాలనలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారని మండల ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యాసంస్థల అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన వెంటనే మండలంలో అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు, తరగతి గదులు, నీటి సరఫరా తదితర నిర్మాణాలకు భారీగా నిధులు మంజూరు చేయించారన్నారు. మండలానికి చెందిన బీసీ గురుకుల పాఠశాల హుజూరాబాద్‌లో కొనసాగుతోందని, తిరిగి మండలానికి తీసుకురావడానికి మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

గన్నేరువరం: చొక్కారావుపల్లె గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీలో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు లభించే పౌష్టిహాకారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ పులి శారద, ఆశ వర్కర్ న్యాత పుష్పలత, తల్లులు బూర రేణుక, ముస్కు మంజుల, అల్లూరి స్రవంతి, జంగిటి పూజ, మొగ్గ జమున, కాంపెల్లి లక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

హుజూరాబాద్: తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్ల మాదిరిగానే తెలంగాణలో అమలు చేస్తే ప్రయోజనముంటుందని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాంగపరంగా రావాల్సిన రిజర్వేషన్లను తగ్గించి బీసీలను రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో అణచివేయాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు.

రికార్డులు పరిశీలన

రామడుగు: గోపాల్‌రావుపేట జిల్లాపరిషత్ పాఠశాలలో శనివారం ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ టీమ్ సభ్యులు విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ, సామాన్య, సాంఘిక, గణితం మార్కుల పరిశీలన చేశారు. దయాకర్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వనితకుమారి పాల్గొన్నారు.

పచ్చదనం పెంచండి

చొప్పదండి: పాఠశాలల్లో మొక్కలు పెంచుతూ పచ్చదనాన్ని కాపాడాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవొల్యూషన్(సీజీఆర్) అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.అనుదీప్ కోరారు. పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సీజీఆర్ యంగ్ ఎర్త్ లీడర్స్ అవగాహన సదస్సు శనివారం జరగగా.. ఆయన పాల్గొన్నారు. ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు జలీల్, వీరేందర్, పుష్పలత, శారద, సుధారాణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌సీ ఉద్యోగులకు సంతాపం

చొప్పదండి: మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన ఎంఆర్‌సీ ఉద్యోగులు ఎర్ర శ్రీనివాస్, రమేశ్‌నాయక్ విధి నిర్వహణలో స్కూల్ కాంప్లెక్స్ నుంచి ఎంఆర్‌సీకి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. చొప్పదండిలోని ఎంఆర్‌సీ ఉద్యోగులు శనివారం వారికి సంతాపం ప్రకటించారు. ఎంఆర్‌సీ ఆవరణలో వారి చిత్రపటాలకు నివాళి అర్పించారు. దుర్గం శ్రీనివాస్, గోపాల్, చంద్రశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు శిక్షణ
- ఏడాదిలో మూడు నెలలపాటు..
- మాస్టర్లతో వారానికి మూడు రోజులు శిక్షణ తరగతులు
- నెలకు రూ.5వేల వేతనం
- శిక్షణ కాలాన్ని ఆరు నెలలకు పెంచాలంటున్న శిక్షకులు



చిగురుమామిడి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థినులు

చిగురుమామిడి: ఆత్మరక్షణ కోసం విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం కరాటే, కుంగ్‌ఫూ, యోగా, మెడిటేషన్ లాంటి తరగతులు నిర్వహిస్తోంది. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల నుంచి తమను తాము కాపాడుకునేందుకు కరాటేలో శిక్షణ ఇప్పిస్తోంది. మండలంలోని 11 ప్రభుత్వ జెడ్పీ పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ తరగుతులు నిర్వహిస్తున్నారు.

ఉదయం, సాయంత్రం..

ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థినులకు మాస్టర్లు కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. చిన్నముల్కనూర్ ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం, బొమ్మనపల్లి, రేకొండ, చిగురుమామిడి, సుందరగిరి, నవాబుపేట్, ఇందుర్తి, చిన్నముల్కనూర్ జెడ్పీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు మాత్రమే కరాటేలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రామంచ, ముదిమాణిక్యం జెడ్పీ పాఠశాలల్లో విద్యార్థినుల సంఖ్య చాలా తక్కువగా ఉండగా.. ఆ పాఠశాలల్లో కరాటేలో శిక్షణ నిర్వహించడం లేదు.

మూడు నెలలు మాత్రమే..

ప్రతి సంవత్సరం ప్రభుత్వం మూడు నెలలు మాత్రమే కరాటేలో శిక్షణ నిర్వహిస్తోంది. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మాస్టర్లు భిక్షపతి, మానస, రమేశ్‌తోపాటు మరో కరాటే మాస్టర్ విద్యార్థులకు ఆయా విభాగాల్లో శిక్షణిస్తున్నారు. నెలకు రూ.5వేల గౌరవ వేతనమిస్తూ ప్రభుత్వం మాస్టర్లతో కరాటేలో శిక్షణ ఇప్పిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 నుంచి ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి నేటి వరకు ఈ పథకం కొనసాగడం విశేషం.

ఆరు నెలలకు పెంచాలి

ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణ కోసం చేపట్టిన కరాటే, యోగా, మెడిటేషన్ తరగతులు మూడు నెలలు సరిపోవడం లేదని, దీన్ని ఆరు నెలలకు పెంచితే బాగుంటుందని పలువురు కరాటే మాస్టర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వారంలో మూడు రోజులు మాత్రమే క్లాసులు చెప్తున్నామని, ఆరు నెలలకు పెంచితే లోతైన శిక్షణ నేర్చుకునే అవకాశముందని పేర్కొంటున్నారు.

ఆరోతరగతి నుంచే..



ఆరోతరగతి నుంచే కరాటే నేర్చుకుంటున్న. మా పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇందులో యోగాసనాలతోపాటు కరాటేలో మెళకువలు నేర్చుకుంటున్నాం. ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. విద్యార్థినులకు భవిష్యత్‌లో ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నా.

– కె.సమన్విత, 9వతరగతి, జెడ్పీఎస్ఎస్, బొమ్మనపల్లి

వారానికి మూడు రోజులు..



చిగురుమామిడి, బొమ్మనపల్లి, రేకొండ జెడ్పీ పాఠశాల్లో కరాటేలో శిక్షణ ఇస్తున్న. వారానికి మూడు రోజులు సోమ, బుధ, శుక్రవారాల్లో క్లాస్ చెప్తాం. నేర్పిస్తాం. కరాటేలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, యోగా, మెడిటేషన్ క్లాసులు చెప్తాం. విద్యార్థినులు చాలామంది కరాటేలో మంచి తర్ఫీదు పొందారు. ప్రభుత్వం మూడు నెలల శిక్షణ కాలాన్ని ఆరు నెలలకు పెంచితే కరాటేలో మరింత లోతైన శిక్షణిచ్చే అవకాశముంది.

– బండారిపెల్లి రమేశ్, కరాటే మాస్టర్, లంబాడిపల్లి, చిగురుమామిడి మండలం

తమను తాము రక్షించుకునేందుకు..



విద్యార్థినులు తమకు తాము రక్షించుకునేందుకు గత ప్రభుత్వం ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో కరాటేలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించింది. ఈ శిక్షణ వల్ల విద్యార్థినులకు మంచి వ్యాయామం చేసినట్లవుతుంది. శరీరంలో ప్రతి అవయవంలో కదలిక వస్తుంది. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన వారితోనే శిక్షణ నిర్వహిస్తున్నాం. ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా సకల ఏర్పాట్లు చేస్తూ పర్యవేక్షణ చేస్తున్నాం.

– పావని, ఎంఈవో, చిగురుమామిడి

అన్నపూర్ణ-కాశీవిశ్వనాథుని కల్యాణం



చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథుని కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ఉదయం అభిషేకం, హోమాది కార్యక్రమాల అనంతరం కల్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. అమ్మవారికి ఆడేపు మహేశ్-సుజాత దంపతులు పుస్తె, మెట్టెలను బహూకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు మెరుగు ప్రకాశ్, కయ్యం శ్రీనివాస్, ముప్పిడి విక్రమ్‌రెడ్డి, తిరుపతి, బరిగెల సదానందం, చిరంజీవి, వెంకన్న, శంకర్, అరుణ్, సాంబారి అజయ్, చంద్రమౌళి పాల్గొన్నారు. సాయంత్రం అన్నపూర్ణ-కాశీవిశ్వనాథుల శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది.

మత్స్యగిరీంద్రున్ని దర్శించుకున్న భక్తులు



శంకరపట్నం: కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామిని శనివారం భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు ప్రాంతాల నుంచి గుట్టకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంతోపాటు అనుబంధ ఆలయాల్లో ఏర్పాటు చేసిన హుండీలను ఈనెల 22న లెక్కించనున్నట్లు ఈవో సుధాకర్ తెలిపారు.

కేజీబీవీలో వీడ్కోలు వేడుకలు



శంకరపట్నం: కేశవపట్నం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. కేజీబీవీలో చదువుతున్న ఎస్సెస్సీ, ఇంటర్ ప్రీఫైనల్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

టీబీ పరీక్షలు చేయించుకోవాలి



బొమ్మనపల్లిలో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

చిగురుమామిడి: రాత్రి చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, తరచూ జ్వరం రావడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏఎన్ఎం ధనలక్ష్మి సూచించారు. శనివారం బొమ్మనపల్లి గ్రామంలో టీబీ వ్యాధిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆశ కార్యకర్తలు కొంకట లింగవ్వ, మిట్టపెల్లి సునీత పాల్గొన్నారు.

చొప్పదండి: మున్సిపల్ కార్యాలయంలో శనివారం టీబీ నిర్మూలన నిక్షయ్ షివిర్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జిల్లా టీబీ నిర్మూలన కోఆర్డినేటర్ అశోక్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం సిబ్బంది, స్వశక్తి మహిళలకు టీబీ నివారణపై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ కీర్తన, సమీనా బేగం, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్, సీహెచ్‌వో వెంకటస్వామి, మల్లీశ్వరి, విజయలక్ష్మి, పుష్పలత, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

కోతుల దాడిలో ఇద్దరికి గాయాలు



బాలుడిని పీహెచ్‌సీకి తీసుకొచ్చిన తండ్రి

శంకరపట్నం: మొలంగూర్ గ్రామానికి చెందిన రెండేళ్ల బాలుడిని కోతులు శనివారం గాయపర్చాయి. మరో వ్యక్తిని కూడా గాయపర్చడంతో కేశవపట్నం పీహెచ్‌సీలో వైద్యం కోసం వచ్చారు. బాలుడు, మరో వ్యక్తికి వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ వైద్య పరీక్షలు చేసి ఇంజక్షన్ వేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శనివారం తెలిపారు. విలాసాగర్ గ్రామానికి చెందిన అడ్డూరి రమేశ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా.. పట్టణంలోని కొత్తపల్లి వద్ద పట్టుకున్నట్లు వివరించారు.

తాటి చెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడు



శంకరపట్నం: కరీంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుర్రం వీరస్వామి శనివారం తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. తాటి చెట్టు ఎక్కిన వీరస్వామి కల్లు గీస్తుండగా.. కాలు జారి చెట్టు మధ్యలో ఆగిపోయాడు. నోటి పళ్లు ఊడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన సమీప రైతులు కిందికి దింపారు. కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్ పథకాలే గెలిపిస్తాయి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

తిమ్మాపూర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను కాంగ్రెస్ పథకాలే గెలిపిస్తాయని ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 24 ఏళ్ల తర్వాత ఉద్యోగులకు ప్రమోషన్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చేసిన మంచి పనులకు లక్ష ఓట్లు వేస్తామని పట్టభద్రులు చెబుతున్నారని అన్నారు. నరేందర్‌రెడ్డి అల్ఫోర్స్ కళాశాల బస్సులు లేకుండా చలో హైదరాబాద్ కార్యక్రమాలు జరిగాయా అని ప్రశ్నించారు. బస్సుల్లో డీజిల్ కొట్టించి పంపించానని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న పెద్దపెద్ద కళాశాలల వాళ్లు కూడా అల్ఫోర్స్ పాఠశాలలో చదివానంటే సీట్లు ఇస్తారన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పోయిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంత కసి మీద జీవన్‌రెడ్డిని గెలిపించామో అలాగే పని చేయాలని కోరారు.

బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థి తరఫున ప్రచారం



బొమ్మనపల్లిలో మాట్లాడుతున్న రవీందర్

చిగురుమామిడి: పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న పులి ప్రసన్న హరికృష్ణను ప్రతి ఒక్కరూ ఆదరించాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ కోరారు. శనివారం బొమ్మనపల్లి గ్రామంలో బీఎస్పీ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నిరుద్యోగులు ప్రసన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని కోరారు. కల్లు గీతా కార్మిక సంఘం నాయకుడు దేశిని రాజయ్య, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి



నివాళి అర్పిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

హుజూరాబాద్: బంజారాల దేవుడు శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి శనివారం హుజూరాబాద్ పోస్టాఫీస్‌లో నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తపాలా కార్య ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యు.మహేందర్, ఎస్టీ పోస్టల్ అసోసియేషన్ డివిజన్ నాయకులు బానోత్ తిరుపతినాయక్, పోస్ట్ మాస్టర్ చిలుకమారి ప్రవీణ్, ఏఐపీఈయూ గ్రూప్-సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, ఉద్యోగులు సందీప్, మోలుగురి శ్రీనివాస్, అనిల్, గౌరవ్, సంకటి హరీశ్, బండి సతీశ్, మొలుగు స్వామి, మడుపు రాజేశ్, ల్యాంఢిగే శివాజీ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట: మండల కేంద్రంలోని 8వ వార్డులో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు ప్రమాదకరంగా ఉంది. రోడ్డు మధ్యలో ఉన్న మురుగు కాలువపై వేసిన పైకప్పు కిందికి కుంగిపోవడంతో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం పాఠశాలకు విద్యార్థులు ఈ దారి గుండా వెళ్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆదమరిచి ఎవరైనా వాహనం నడిపితే ప్రమాదం జరిగే అవకాశముంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఇల్లందకుంట, సెల్ నంబర్: 9849660330

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

చెత్త తొలగింపు

సాక్షి స్పందన



ఇల్లందకుంట: మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో జమ్మికుంట వైపు వెళ్లే రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వెలువడుతోంది. ఈనెల 12న సాక్షిలో ప్రచురితమైన వాట్సాప్ కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో పారిశుద్ధ్య సిబ్బంది శనివారం పేరుకుపోయిన చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అండ



బ్యాంకాక్‌లోని కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: చెల్పూర్ గ్రామానికి చెందిన పుల్ల స్రుజన్ జమ్మికుంటలో దళితబంధు పథకం కింద పెయింటింగ్ షాప్ నిర్వహిస్తున్నాడు. కంపెనీ ఇచ్చిన ఆఫర్‌తో బిజినెస్ టూర్ నిమిత్తం బ్యాంకాక్ వెళ్లిన స్రుజన్ ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలంగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిమిత్తం స్రుజన్ బ్యాంకాక్‌లో ఉండడంతో స్రుజన్ సతీమణి స్నేహ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని కలిశారు. తన భర్తను బ్యాంకాక్ నుంచి హుజూరాబాద్‌కు రప్పించాలని విజ్ఞప్తి చేసింది. వివరాలు తెలుసుకున్న కౌశిక్‌రెడ్డి వెంటనే బ్యాంకాక్ వారితోపాటు బ్యాంకాక్ పంపించిన కంపెనీతో మాట్లాడారు. బ్యాంకాక్ నుంచి బాధితున్ని హుజూరాబాద్‌కు రప్పించేందుకు అన్ని రకాల చర్యలు వెంటనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. బాధితుడికి కంపెనీ నుంచి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ ఇప్పించాలన్నారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని అన్నారు. మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వనజ

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వనజ, సీనియర్ పీజీటీ అంజయ్య, ఉపాధ్యాయులు పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలున్నందున వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్‌కు కచ్చితంగా హాజరు కావాలని సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని కోరారు. ఆరు నుంచి తొమ్మిదోతరగతి చదువుతున్న విద్యార్థులపై కూడా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకొని బోధిస్తున్నారని, తప్పులు లేకుండా చదవడం, రాయడం వచ్చేలా ఇంటి వద్ద కూడా చూడాలన్నారు. పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం, గణితం, ఆంగ్లంలో ప్రదర్శనలు, గ్రంథాలయంలోని పుస్తకాల ప్రదర్శన నిర్వహించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



జోత్స్నకు ఆర్థిక సాయం అందిస్తున్న రాజిరెడ్డి

చిగురుమామిడి: బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దరిపెల్లి రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.. ఆయన కుటుంబానికి ఆదర్శ పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ.80,029 ఆర్థిక సాయం అందించారు. శనివారం సంఘం కార్యాలయ ఆవరణలో బొమ్మనపల్లి గ్రామ ఆదర్శ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు మడమడకల రాజిరెడ్డి చేతుల మీదుగా రవికుమార్ భార్య జోత్స్నకు అందించారు. రూ.8,300 పొదుపులు, రూ.1,729 బోనస్ కింద, సామూహిక బీమా కింద రూ.60,000, విపత్ సహాయం కింద రూ.10,000 అందించారు. సైదాపూర్ పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపెల్లి రవీందర్, ఆదర్శ పురుషుల పొదుపు సంఘం వైస్ చైర్మన్ మ్యాదర స్వామి, పాలకవర్గ సభ్యులు మామిడి వెంకటయ్య, పెద్దపెల్లి రవీందర్, విజ్జగిరి సంపత్ తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ తదితరులు

జమ్మికుంట: పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఈనెల 17న కేసీఆర్ జన్మదినం సందర్భంగా నిర్వహించే గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా వృక్షార్చన కార్యక్రమం పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రం పచ్చబడాలనే సంకల్పంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఫొటో దిగి వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మొలుగూరి దిలీప్, పద్మశాలీ సంఘం నాయకుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సామూహిక వివాహాలకు హాజరు కావాలి

జమ్మికుంట: పట్టణానికి చెందిన టీపీసీసీ సభ్యుడు, అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి, అనిత ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం నిర్వహించే ఉచిత సామూహిక వివాహాలకు బంధుమిత్రులు, నాయకులు హాజరు కావాలని శనివారం కోరారు.